# నీకు ప్రశ్నలున్నప్పుడు

## చదువుటకు నియమించినవి #26

VI. మూడవ పస్కా నుండి యేసు బేతనియకు వచ్చువరకు. (కొనసాగింది).

S. యెరూషలేముకు చివరి ప్రయాణం (కొనసాగింది).

4. విడాకులను గూర్చిన ప్రశ్న – వివాహముపై ఉపదేశం (మత్తయి 19:3–12; మార్కు 10:2–12).
5. పిల్లలను గూర్చిన అపోహలు – పిల్లలవలె నుండుటను గూర్చిన ఉపదేశం (మత్తయి 19:13–15; మార్కు 10:13–16; లూకా 18:15–17).
6. నిత్యజీవమును గూర్చిన ప్రశ్న – ధనము మీద ఉపదేశం (యువక అధికారి కథ) (మత్తయి 19:16–26; మార్కు 10:17–27; లూకా 18:18–27).
7. బహుమానాన్ని గూర్చిన ప్రశ్న – దేవుని దీవెనలపై ఉపదేశము (మత్తయి 19:27–30; మార్కు 10:28–31; లూకా 18:28–30), ద్రాక్షతోటలో పనివారి ఉపమానంతో కలిసి (మత్తయి 20:1–16).

## పరిచయం

బైబిలు క్లాసులో ప్రశ్నలడగడానికి కొందరు వెనుకాడతారు. అడిగితే క్లాసును భంగం చేసినట్టు ఉంటుందని వారు తలంచవచ్చు. విషయ పరిజ్ఞానం లేనివారైనట్టు తమ్మును గూర్చి యితరులు తలంచుతారేమోయని కూడా వారు తలంచవచ్చు. కారాణాలేమైనా, ప్రశ్నలు అడగకుండా జవాబులు పొందకుండా మిగిలిపోతాయి. ఏదియెలాగున్నా, సమర్థులైన ఉపదేశకులు ప్రశ్నలను ఆహ్వానిస్తారు. అభ్యాసంలో ప్రశ్నలు ముఖ్యమైన భాగంగా వారు తలంచుతారు. ప్రశ్నించేవాడు ఆలోచిస్తున్నాడని ప్రశ్నలే తెలుపుతాయి. ప్రశ్నించేవాడు నేర్చుకొనడానికి సిద్ధంగా ఉన్నట్టు యథార్థమైన ప్రశ్నలు సూచిస్తాయి.

మన గత పాఠంలో, ప్రభువైన యేసు యెరూషలేమునకు చివరి ప్రయాణం ఆరంభించి, ఆయన యోర్దాను నది తూర్పు తీరానికి వచ్చేటప్పుడు, పస్కాపండుగకు వచ్చే యాత్రికులాయనను చుట్టుముట్టారు. ఆయన ప్రయాణం చేస్తూ మానక బోధిస్తునే ఉన్నారు (మార్కు 10:1). తన శత్రువులు, తన శిష్యులు, యింకా యితరులు మానక ఆయనను ప్రశ్నలు అడుగుతునే ఉన్నారు (మత్తయి 19:3, 7; మత్తయి 19:25, 27; మార్కు 10:10; మత్తయి 19:16, 20). క్రీస్తు మనస్సు సిలువపై కేంద్రీకరింపబడియున్నది (లూకా 12:50; మత్తయి 20:17–19), ప్రశ్నలను ఆయన నిరాశపరచలేదు. ఏ ప్రశ్నకు జవాబు చెప్పకుండా మానలేదు. “బోధకుడు నన్ను అలక్ష్యం చేశాడు; ఆయన

పట్టించుకోలేదు" అని ప్రశ్నించిన వారెవ్వరూ తిరిగిపోలేదు.

ఆ ప్రయాణంలో వారడిగిన కొన్ని ప్రశ్నలు ఈ పాఠంలో చేరాయి. ప్రభువు యిచ్చిన జవాబులు నీకున్న ప్రశ్నలకు జవాబులుగా ఉండవచ్చు. కనీసం, ప్రశ్నలు ఉండడంలో తప్పులేదు అని నీవు నేర్చుకోగలవు – జవాబులు కనుగొనడానికి ప్రభువు సహాయపడవచ్చు కూడా.

## విడాకుల సంగతి ఏమిటి?

## (మత్తయి 19:3-12; మార్కు 10:2-12)[1]

**పరిసయ్యులు ప్రశ్నించారు (మత్తయి 19:3; మార్కు 10:2)**

ప్రభువు వీడని శత్రువులైన పరిసయ్యులు పయనిస్తున్నారు. దీనికి కొంచెం ముందుగా, "దేవుని రాజ్యము ఎప్పుడు వచ్చున"ని అడిగారు (లూకా 17:20).[2] ఇప్పుడు మరో ప్రశ్నతో ఆయనకు అంతరాయం కలిగిస్తున్నారు. "పరిసయ్యులు ఆయనను శోధింపవలెనని ఆయన యొద్దకు వచ్చి – ఏ హేతువు చేతనైనను పురుషుడు తన భార్యను విడనాడుట న్యాయమా? అని అడుగగా" (మత్తయి 19:3). ప్రజలు జవాబులు కనుగొనాలని యథార్థంగా అనేక ప్రశ్నలు అడిగిన మాట వాస్తవమే గాని అప్పుడప్పుడు ఈలాటి దురుద్దేశ పూరితమైనవి ఉండేవి. ఈ ప్రశ్న ఉచ్చులోకి లాగడానికి అడిగింది. అది అనేక కోణాలనుంచి విసురుతుంది.

తన భార్యయందు అపవిత్రత కన్పించినట్టయితే, ఆ మానభంగ సూచననుబట్టి "పరిత్యాగ పత్రికను"[3] వ్రాసియిచ్చి పంపివేయవలెనని మోషే తెలిపాడు (ద్వితీయో. 24:1). న్యాయనిష్ణాతులు "some indecency" అనే మాటను పట్టి చీలిపోయారు. వారు ప్రధానంగా రెండు వర్గాలుగా అయ్యారు: ఒకటి హిల్లెల్ ముఠా, రెండవది షమ్మయి ముఠా. ఏ అల్పమైన కారణాన్ని బట్టియైనా పురుషుడు తన భార్యను విడనాడవచ్చునని హిల్లెల్ ముఠా మోషే మాటల భావంగా పేర్కొంది. ఉదాహరణకు, ఆమె రొట్టెను ఎక్కువగా మాడ్చినా లేదా ఆమె కంటే ఎవరైనా అందంగా యౌవనంగా కన్పించినా. షమ్మయి ముఠా అయితే, కేవలం లైంగిక అవినీతికి మాత్రమే విడనాడడాన్ని అంగీకరించింది. ఈ రెండింటిలో క్రీస్తు ఏదో యొక దానివైపు మొగ్గు చూపుతారని పరిసయ్యులు ఊహించారు. దాన్నిబట్టి, అందుకు వేరైన ముఠా ఆయనను వ్యతిరేకిస్తుందని వారి తలంపు.

పైగా, అంతకు ముందు, ప్రభువైన యేసు విడాకుల విషయంలో మాట్లాడారు (మత్తయి 5:31, 32). ఆయన మోషేకి వ్యతిరేకి అని స్థాపించగలిగితే, ప్రజల ఎదుట ఆయనను చెడ్డగా చూప వచ్చుననేది వారి తలంపు. యేసు ఏ సమాధానమిచ్చినా, తనకు తానే ముప్పుతెచ్చుకుంటాడు. ఇది పూర్తిగా అపాయకరమైన పరిస్థితి.[4]

**ప్రభువు బదులిచ్చారు (మత్తయి 19:3-6; మార్కు 10:6-9[5])**

నేను ఉపదేశం చేసేటప్పుడు, ప్రశ్నలకు జవాబివ్వడానికి ఆనందిస్తాను - కాని విడాకుల మీద జవాబులివ్వడం నాకు యిష్టమైనవి కావు. క్లాసులో అడిగే మొదటి ప్రశ్న ఈ అంశమీదదై యుంటే, "ఆరంభించడానికి సులభమైన ప్రశ్న అడగండి" అని నేనంటాను. అయితే ప్రభువు బదులివ్వడానికి వెనుకాడలేదు. ఆ వర్గాల్లో దేని వైపుకు మొగ్గకుండ ఆయన బదులిచ్చారు. ఆదికాండం 1, 2లో, వివాహానికి దేవుని ఆది సంకల్పం నొద్దకు ఆయన వెళ్లారు.

> ఆయన - సృజించిన వాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీనిగాను,[6] సృజించెననియు - ఇందు నిమిత్తము పురుషుడు తలిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏకశరీరముగా,[7] ఉందురని చెప్పెననియు మీరు చదువలేదా? కాబట్టి వారికను ఇద్దరు కాక ఏక శరీరముగా ఉన్నారు గనుక దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచ కూడదని చెప్పెను (మత్తయి 19:4-6).[8]

ద్వితీయో. 24లో మోషే ఏమి చెప్పాడో, దాని విషయమై పరిసయ్యులు ప్రశ్నించితే, ఆ అంశం మీద మోషే అంతకు ముందు ఏమి వ్రాశాడో ఆ సంగతిని ఆయన వారికి గుర్తు చేశారు. అందును బట్టి తనకును వారి మహా నాయకునికిని మధ్య ఏ సంఘర్షణ లేదని ఆయన చూపారు.

**పరిసయ్యులు ప్రశ్నించారు (మత్తయి 19:7)**

కలత చెందిన పరిసయ్యులు, "ఆలాగైతే పరిత్యాగ పత్రిక నిచ్చి ఆమెను విడనాడుమని మోషే ఎందుకు ఆజ్ఞాపించెనని వారాయనను అడుగగా" (మత్తయి 19:7). అంటే, "వివాహము శాశ్వతమైనదిగా దేవుడు ఉద్దేశించితే, మోషే ద్వితీయో. 24:1-4ను ఎందుకు వ్రాశాడు?"[9]

**ప్రభువు బదులిచ్చారు (మత్తయి 19:8, 9)**

"ఆయన - మీ హృదయ కాఠిన్యమును బట్టి మీ భార్యలను విడనాడ మోషే సెలవిచ్చెను, గాని ఆదినుండి ఆలాగు జరుగలేదు" (మత్తయి 19:8) అని ఆయన తెలిపారు. పరిత్యాగ పత్రికను మోషే **ఆజ్ఞాపించెనని** (7 వ.) పరిసయ్యులు అంటే, మోషే **అనుమతి నిచ్చాడు** అని ప్రభువు అన్నారు (8 వ.) యిందులో చాల వ్యత్యాసముంది.

బైబిలు "ఆరంభం నుండి" వివాహము శాశ్వతమైనదిగా ఉండాలని దేవుడు ఉద్దేశించాడు (8 వ.; ఆది. 2:24). పాత నిబంధన అంతంలో "భార్యను పరిత్యజించుట నాకు అసహ్యమైన క్రియ" అని దేవుడు సెలవిచ్చాడు (మలాకీ 2:16). ఇది వాస్తవమైయుండగా, పరిత్యాగం ఎందుకు అనుమతింపబడియుంటుంది? అది కేవలం "మీ హృదయ కాఠిన్యమును బట్టియే" నని ప్రభువు చెప్పారు. పెద్దల పట్ల సహింపరాని చర్యలు ఒక్కొక్కప్పుడు పిల్లలు చేస్తే ఆమోద యోగ్యమౌతాయి. అలాగే ప్రభువు ఇశ్రాయేలీయులతో, ఆరంభ దినాల్లో అనుమతినిచ్చాడు.[10] అపొ. 17:30లో మనం యిలా

గుర్తుచేయబడ్డాం: "ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు."[11]

వివాహము, విడాకులు అనేదానిపై ప్రభువు ముందుగా బోధించిన దానిని ఆయన ఉపసంహరించుకొనవలసినదిగా పరిసయ్యులు ఆయనను బలవంతపెట్ట తలంచి నట్టయితే, వారు చాలా పొరబడినవారై యుంటారు (మత్తయి 5:31, 32), ఆయన గతంలో చెప్పిన దానిని, ఒక్క మినహాయింపుతో తిరిగి చెప్పారు: "మరియు వ్యభిచారము నిమిత్తమే తప్ప తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లి చేసికొనువాడు వ్యభిచారము చేయుచున్నాడనియు విడనాడబడినదానిని పెండ్లి చేసికొనువాడు వ్యభిచారము చేయుచున్నాడనియు మీతో చెప్పుచున్నానని వారితో అనెను" (మత్తయి 19:9).[12]

ప్రభువుకు ఉచ్చు వేయడంలో, చిక్కించుకొనడంలో పరిసయ్యులు మరోసారి విఫలమయ్యారు. మరోసారి వారు సిగ్గుపడ్డారంటే, ముఖాలు ఎర్రబారాయంటే సందేహం లేదు.

## శిష్యులడిగారు; ప్రభువు బదులిచ్చారు;

### శిష్యులడిగారు (మార్కు 10:10-12; మత్తయి 19:10)

తరువాత, ప్రభువైన యేసు తన శిష్యులతో ఏకాంతంలో ఉండగా,[13] ఆ అంశముమీద వారు ప్రశ్నింపసాగారు (మార్కు 10:10). తన భార్యను పరిత్యజించువాని గూర్చి ముందుగా ఆయన ఏమి చెప్పారో, దానినే తిరిగి చెప్పారు (మార్కు 10:11). స్త్రీ తన భర్తను విడిచిపెట్టడాన్ని గూర్చి ఆయన వివరించారు: "మరియు స్త్రీ తన పురుషుని విడనాడి మరియొకని పెండ్లిచేసికొనినయెడల ఆమె వ్యభిచరించుచున్నదని వారితో చెప్పెను" (మార్కు 10:12). యూదులు విడనాడుటను పురుషుల హక్కుగా భావించేవారు. అయితే, కొన్నిపరిస్థితులలో, స్త్రీ న్యాయస్థానానికి వెళ్లి భర్త తనకు విడాకులు యిచ్చేలా బలవంతంచేయవచ్చు .[14] అన్యజనుల మధ్య విడాకులు స్త్రీల నుండి వచ్చేది సాధారణం (1 కొరింథీ. 7:13 చూడు).[15]

వివాహము స్థిరమైనదనే క్రీస్తు బోధను దృఢపరచడంలో శిష్యులు విఫలులౌతున్నారు, కాని అసలు విషయాన్ని మాత్రం శిష్యులను దాటి వెళ్లలేదు. "ఆయన శిష్యులు - భార్యాభర్తలకుండు సంబంధము ఇట్టిదైతే పెండ్లిచేసికొనుట యుక్తముకాదని ఆయనతో చెప్పిరి" (మత్తయి 19:10). అంటే, వివాహము చేసికొని విడిపోవడం కంటే వివాహం చేసికొనకుండుటయే ఉత్తమమనేది భావం. బైబిలు విద్యలేనివాడును, లోకస్థుడును బహు తేలికగా విషయాలు ఆలోచిస్తారు. జీవితమంతా వివాహంచేత బంధింపబడడంకంటే స్త్రీ పురుషులు జారత్వం కొనసాగడం శ్రేయస్కరమని వారు తలంచుతారు.[16]

### ప్రభువు బదులిచ్చారు (మత్తయి 19:11, 12)

"అందుకాయన-అనుగ్రహము నొందినవారు తప్ప మరి ఎవరును ఈ మాటను అంగీకరింపనేరరు" (11 వ.). "దీనికి ముందు" విషయం -"వివాహం చేసికొనకుంటేనే మంచిదని" శిష్యులు అన్నారు. ఈ ప్రతిపాదన "ప్రతి మనుష్యుడు" అంగీకరించలేదని

చెప్పడంలో, ప్రతివాడును వివాహం లేకుండ ఉండలేదని సూచించి - జన్మసిద్ధంగా లైంగికతను కలిగి ఉండని వాళ్ళు (12ఎ వ.), మనుష్యుల నిర్బంధం వల్ల లైంగిక సంబంధాలను విసర్జించినవాళ్ళు[17]; (12బి వ.) ఉన్నట్టు ప్రభువు తెలిపారు.

చివరిగా, "పరలోకరాజ్యము కొరకు తమ్మును తామే నపుంసకులుగా చేసి" కున్నవారిని గూర్చి ఆయన తెలియజేశారు (12సి వ.). వీరు తమ దేహాలను ఛేదించుకున్నవారు కారు. దేహము పరిశుద్ధాత్మకు "ఆలయంగా" గౌరవింపబడవలసి యుంది (1 కొరింథీ. 6:19; రోమా 12:1). గనుక దేవునికిని మనుష్యులకును పరిచర్య చేయడానికి గాను వారి సమయం పూర్తిగా సమర్పించుకొనడానికి గాను వివాహరాహిత్య జీవితాన్ని కోరకున్నవారు వీరు (1 కొరింథీ. 7:32-34 చూడు).[18] "(ఈ మాటను) అంగీకరింపగలవాడు అంగీకరించునుగాక అని (ఆయన) వారితో చెప్పెను" (మత్తయి 19:12డి). యథార్థంగా, మనలో అనేకులకు అది అనుగ్రహింపబడలేదు (11 వ.). వివాహరాహిత్య జీవితాన్ని జీవించుతూ శోధనలకు లోనగుట కంటే; వివాహబంధములో ఉండడం మేలు (1 కొరింథీ. 7:2, 7 చూడు).

తన శిష్యులకు ప్రభువు యిచ్చిన జవాబును యిలా సంగ్రహం చేయవచ్చు: "వివాహం చేసికొనడం మంచిది. అయితే వివాహం చేసికొన్నవారు అది జీవితాంతము వరకు అని గ్రహించాలి!"

## పిల్లలను గూర్చిన సమాచారమేమి?
## (మత్తయి 19:13-15; మార్కు 10:13-16; లూకా 18:15-17)[19]

### పిల్లలు ప్రాముఖ్యమైనవారు

విశ్రాంతి స్థలమువద్ద, ప్రభువు దగ్గర దీవెనలను పొందాలని తల్లులు తమ పిల్లలను ఆయనవద్దకు తీసుకుని వచ్చారు. ప్రార్థన కొరకు మతనాయకులయొద్దకు తల్లులు తమ పిల్లలను తీసికొనిరావడం అసాధారణమైన సంగతి ఏమాత్రం కాదు.[20]

క్రీస్తు శిష్యులు ఆ స్త్రీలను గద్దించారు. పిల్లలతో కాలయాపనచేసేదానికంటే "ముఖ్య మైన పనులు" ప్రభువుకు ఉన్నాయనే ఉద్దేశంతో శిష్యులు అలా చేసియుంటారేమో లేదా వారు ప్రభువుకు శ్రమ యివ్వకూడదని అలా చేశారేమో. ఏదియెలాగున్నా, గద్దించినవారిని ప్రభువు యిలా గద్దించారు: "-చిన్న పిల్లలను ఆటంకపరచక వారిని నా యొద్దకు రానియ్యుడి; పరలోక రాజ్యము ఈలాటి వారిదని వారితో చెప్పారు" (మత్తయి 19:14).

ప్రతి తల్లిని (తండ్రిని) తాకే ఒక దృశ్యము క్రీస్తు తమ పిల్లల కొరకు ప్రార్థించడం: "ఆ బిడ్డలను ఎత్తి కౌగిలించుకొని, వారి మీద చేతులుంచి[21] ఆశీర్వదించెను"[22] (మార్కు 10:16). "మనం నేడు యిచ్చే సద్భావన స్థితి ఒకప్పుడు పిల్లలకు లేదని జ్ఞాపకముంచుకో. నేడు బిడ్డలకు యిచ్చే శ్రద్ధగాని అభిమానంగాని నేరుగా యేసుక్రీస్తు బోధకు నిజంగా ఆరోపించబడవలసియుంది" అని H. I. Hester రాశాడు.[23] "యేసు నేర్పించేవరకు

పిల్లలు తామందుకోవలసినంత ఆప్యాయతను, శ్రద్ధను పెద్దలనుండి పొందలేదని" Robert Culver అతనితో ఏకీభవించాడు.[24]

### పిల్లలవలె ఉండుట తప్పని సరి

పిల్లలవలే ఉండవలసిన అవసరతను గూర్చి బోధించడానికి ప్రభువు తిరిగి ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు.[25] "చిన్న బిడ్డలవలె దేవుని రాజ్యము నంగీకరింపని వాడు అందులో నెంత మాత్రము ప్రవేశింపడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (మార్కు 10:15).

చిన్న పిల్లలను ప్రభువు దీవించడమనే ఈ సంఘటన – చిన్న పిల్లల "బాప్తిస్మాన్ని" సమర్థించదని చెప్పడం అవసరమేకావచ్చు. దానికి భిన్నంగా, పిల్లలు పవిత్రంగా పరిశుద్ధంగా జన్మించారనేది ఈ సందర్భంలోని ప్రభువు మాటలయందు గుప్తమైయుంది. పరలోకానికి వారిని సిద్ధపరచడంలో, మనుష్యుడు రూపొందించిన పద్ధతి ఏదీ పనికిరాదు.

## ఆస్తిని గూర్చిన సమాచారమేమి?

## (మత్తయి 19:16-26; మార్కు 10:17-27; లూకా 18:18-27)

### ఒక ధనవంతునికి సవాలు (మత్తయి 19:16–22; మార్కు 10:17–22; లూకా 18:18–23)

పిల్లల కొరకు ప్రభువు ప్రార్థించిన పిమ్మట, యెరూషలేమునకు ఆయన తన ప్రయాణాన్ని కొనసాగించారు (మత్తయి 19:15). ఒక యువకుని తొందరపెట్టిన ప్రశ్నతో ఆయనను మరోసారి నిలిపివేశారు (మార్కు 10:17). ఇతనిని సాధారణంగా "ధనవంతుడైన యౌవన అధికారి" అని పిలుస్తారు. ఏ ఒక్క లేఖన భాగం కూడా యితని యిలా వర్ణించ లేదు; అయితే అతడు అధికారియని[26] (లూకా 18:18) అంటుంది. మత్తయి 19:20, 22 అతడు యౌవనుడైనట్టు సూచిస్తుంది. అయితే మూడు సువార్త రచనలు – అతడు ధనవంతుడని చూపుతున్నాయి (లూకా 18:23; మత్తయి 19:22; మార్కు 10:22లను కూడా చూడు).

ధనవంతుడైన ఈ యౌవన అధికారి పరిగిడుతూ ప్రభువు చెంతకు చేరి, "ఆయన యెదుట మోకాళ్లూని, సద్బోధకుడా, నిత్యజీవమునకు వారసుడనగుటకు నేనేమి చేయుదునని ఆయన నడిగెను" (మార్కు 10:17).[27] "మంచి" అనే మాటకు ప్రభువు మొదటిగా స్పందించారు: "యేసు – నన్ను సత్పురుషుడని యేల చెప్పుచున్నావు? దేవుడొక్కడే గాని మరి ఎవడును సత్పురుషుడు కాడ"ని చెప్పెను (మార్కు 10:18). కొందరన్నట్టు, క్రీస్తు యిక్కడ తన దేవత్వాన్ని కాదనడం లేదు. కాని "మంచి" అనే పదంలో సంపూర్ణముగా గుప్తమైయున్న సంగతిని అతడు గ్రహించాలని కోరి ఆయన యిలా అన్నారు. నిజంగా క్రీస్తు మంచివాడని (సత్ పురుషుడని) అతడు నిజంగానే గ్రహించియున్నట్టయితే, ఆయన సశరీరుడుగా ప్రత్యక్షమైన దేవుడని ఎరిగియుండేవాడే

(యోహాను 1:1, 14; మత్తయి 1:23). మరో విధంగా చెప్పాలంటే, ప్రభువు అతనిలో విశ్వాసాన్ని పదిలపరచగోరారు – అతడు ఎదుర్కొనబోయే సవాలుకు అవసరమైన విశ్వాసం.

తరువాత నిత్య జీవమునకు వారసుడగుట అనే ప్రశ్నను సంధించారు. ఆ సమయంలో అమలులో ఉన్న ధర్మశాస్త్రాన్ని ఆయన సూచించారు.[28] ప్రత్యేకించి. పది ఆజ్ఞలలో అయిదింటిని ఆయన జ్ఞప్తి చేశారు. “వ్యభిచరింపవద్దు, నరహత్యచేయవద్దు, దొంగిలవద్దు, అబద్ధసాక్షము పలుకవద్దు, నీ తలిదండ్రులను సన్మానింపుమను ఆజ్ఞలను ఎరుగుదువు గదా అని అతనితో చెప్పెను” (లూకా 18:20; నిర్గమ. 20:12–16 చూడు: ద్వితీయో. 5:16–20).[29] ఇంకో మాటల్లో చెప్పాలంటే, “నిత్యజీవానికి నీవు వారసుడవు కాగోరితే, దేవుడు ఆజ్ఞాపించినవి జరిగించు.” అందుకతడు, “బోధకుడా, బాల్యమునుండి ఇవన్నియు అనుసరించుచునే యుంటిని,” “ఇకను నాకు కొదువ ఏమని ఆయనను అడిగెను” (మార్కు 10:20; మత్తయి 19:20బి).

మానవ హృదయంలోనికి చూడగల క్రీస్తు మేలైనదానికొరకు అణగియున్న శక్తిని, సరియైన దాన్నిచేయాలన్న అతని కోర్కెను చూచారు. “యేసు అతని చూచి అతని ప్రేమించి” అని మార్కు గుర్తిస్తున్నాడు (మార్కు 10:21ఎ). అతడు ప్రత్యేకమైన యువకుడు. గనుక ప్రభువు అతనితో యిలా అన్నారు: “–నీకు ఒకటి కొదువగానున్నది;[30] నీవు వెళ్లి నీకు కలిగినవన్నియు అమ్మి బీదలకిమ్ము, పరలోకమందు[31] నీకు ధనము కలుగును; నీవు వచ్చి నన్ను వెంబడించుమని చెప్పెను” (మార్కు 10:21బి).[32]

“కలిగినవన్నియు అమ్మి బీదల” కివ్వడం అనేది శిష్యులుగా ఉండడానికి సార్వత్రిక మైన ఆజ్ఞ కాదు – అని సాధారణమైన ఆమోదం పొందింది.[33] అదే వాస్తవమైయుండగా, ప్రభువు ఆ యువకునికి ఆలాటి ఆజ్ఞను ఎందుకు జారిచేసినట్టు? దీనికి కనీసం రెండు అవకాశాలున్నాయి.

(1) క్రీస్తు అతని హృదయంలోనికి చూచినప్పుడు, అతని ప్రాథమిక సమస్య ధనాపేక్షగా గోచరించినట్టుంది. పదింటిలో అయిదు ఆజ్ఞలను ప్రభువు కోట్ చేసిన సంగతి ముందుగానే అనుకొన్నాం వాటిలో చివరి ఆరు ఆజ్ఞలు ఒకే యూనిట్‌గా భావింపబడి, ఒకడు తన పొరుగువానిని ఎలా చూస్తాడో నిరూపిస్తాయి. ఈ ఆరింటిలో క్రీస్తు ప్రభువు కోట్ చేయనిది ఏది? పదవ ఆజ్ఞ: “నీవు ... ఆశింపవద్దు” (నిర్గమ. 20:17; ద్వితీయో. 5:21).[34] ఆ ఆజ్ఞను కోట్ చేయకుండ మానింది కావాలనే. ఆశించడమనేది ఆ అధికారికిని నిత్యజీవానికిని మధ్య నిలిచినట్టుంది. తానేమైయుండాలో దానినుండి వానిని తొలిగించే దేనిని శిష్యుడనేవాడు తనకు ఉంచుకొనకూడదని ప్రభువు ముందుగనే నొక్కి చెప్పారు (మత్తయి 5:29, 30; 18:8, 9). కలిగినవన్నియు అమ్మి బీదలకియ్యడమనేది సార్వత్రిక ఆజ్ఞ కాదు. కాని “అస్థిరమైన ధనమునందు” నమ్మిక యుంచిన ప్రతివానికి అది వర్తిస్తుంది (1 తిమోతి. 6:17).

(2) ప్రభువు అతని ప్రేమించి, అతనిలో అణగియున్న శక్తిని చూచినట్టు మనం గమనించాం. తనకు కలిగినదంతయు అమ్మి పేదలకిచ్చి, తనను వెంబడించుమని అతనికి ప్రభువు తెలుపుటలో పూర్తి సమయం శిష్యుడుగా ఉండుమని ప్రభువు అతని

కోరియుండవచ్చు - దానికి ఒకడు సమస్తాన్ని విడిచిపెట్టవలసి యుంటుంది. (ఈ కథకు వెంట వచ్చినదాన్ని: మత్తయి 19:27లో చూడు.)[35]

ప్రభువు పిలుపుకు ఈ యువకుడు ఎలా స్పందించాడు? లూకా యిలా రాశాడు: "అతడు మిక్కిలి ధనవంతుడు గనుక ఈ మాటలు విని మిక్కిలి వ్యసనపడగా ..." (లూకా 18:23ఎ). "... ఆ మాటకు ముఖము చిన్నబుచ్చుకొని, దుఃఖపడుచు వెళ్లిపోయెను" (మార్కు 10:22). అతనికి నిత్యజీవం కావాలి, కాని వెలలేకుండ కావాలి.

## ధనవంతులందరికి సవాలు (మత్తయి 19:23-26; మార్కు 10:23-27; లూకా 18:24-27)

ఆ మనుష్యుడు వెళ్లుచుండగా చూచి (లూకా 18:24), ఆయన హృదయము బరువెక్కియుండాలి. ఆయన తన శిష్యులకు యిలా తెలియజేశారు, "ఆస్తిగలవారు దేవుని రాజ్యములో ప్రవేశించుట ఎంతో దుర్లభము" (మార్కు 10:23). ఆ విషయాన్ని మనస్సులో నాటించడానికి గాను, "ధనవంతుడు దేవుని రాజ్యములో ప్రవేశించుటకంటె ఒంటె సూది బెజ్జములో దూరుట సులభము" అని చెప్పారు (మార్కు 10:25). సూది బెజ్జము వంటి ద్వారము అనే దాన్ని గూర్చి వినియుంటే మరచిపో. ఈ భావాన్ని కొందరు రచయితలు వ్యాపింపజేశారు.[36] "ప్రజలతో ఏది అసాధ్యమో" ప్రభువు దానిని గూర్చి మాట్లాడారు (లూకా 18:27): అక్షరార్థమైన ఒంటె సూది బెజ్జంలో దూరడం అసాధ్యమైనట్టు.

అందుకు శిష్యులు మిక్కిలి ఆశ్చర్యపడి "ఆలాగైతే ఎవడు రక్షణపొందగలడని" అడిగారు (మత్తయి 19:25). ధనం కలిగియుండడం దేవుని ఆశీర్వాదమని యూదులు తలంచేవారు. ధనవంతుడే రక్షింపబడకుంటే ఎవ్వడూ రక్షింపబడడని వారి తలంపు. "ఇది మనుష్యులకు అసాధ్యమేగాని దేవునికి సమస్తమును సాధ్యమని" ప్రభువు తెలిపారు (మత్తయి 19:26; యోబు 42:2 చూడు). ధనవంతుడు ఆయన వాక్యము నంగీకరించి, తన్ను తాను దానికి లోబరుచుకొనినట్టయితే, ధనవంతుని హృదయాన్ని ఆయన మార్చగలడు (1 తిమోతి 6:9, 10, 17-19 చూడు).

## బహుమానాల సంగతి ఏమిటి? (మత్తయి 19:27-20:16; మార్కు 10:28-31; లూకా 18:28-30)

### బహుమానములు మితిమించినవి (మత్తయి 19:27-29; మార్కు 10:28-30; లూకా 18:28-30)

తన ఆస్తిని అమ్మి తన్ను వెంబడించుమని ప్రభువు ఆ అధికారియైన యువకునికి తెలియజేయగా, అతడు ఆ ఆహ్వానాన్ని నిరాకరించాడు. దానికి భిన్నంగా క్రీస్తు యొక్క

అపొస్తలులు ఆయన పిలుపునకు లోబడ్డారు (మత్తయి 4:18-22; లూకా 5:11, 27, 28). గనుక పేతురు ప్రభువును యిలా అడిగాడు "-ఇదిగో మేము సమస్తమును విడిచిపెట్టి నిన్ను వెంబడించితిమి గనుక మాకేమి దొరుకును?" (మత్తయి 19:27).

దేవునికి లోబడడంలో ఏదో బహుమానం పొందవచ్చుననే భావన లేక తలంపును కొందరు తప్పుపడతారు. ప్రభువును వెంబడించడంలో బహుమానాలు పొందాలనేది ప్రాథమిక హేతువైయుండ కూడదు (1 కొరింథీ. 13:1-3 చూడు). కాని బహుమానాలను గూర్చి బైబిలు బహు ఎక్కువగా చెప్తుంది (మత్తయి 5:12; 6:4, 5; 10:41, 42; 1 కొరింథీ 3:8; 2 యోహాను 8). అపొస్తలులకు చెందిన ప్రత్యేకమైన బహుమానాలను గూర్చి ప్రభువు తొలిగా ప్రస్తావించారు: "యేసు వారితో ఇట్లనెను - (ప్రపంచ) పునర్జననమందు మనుష్యకుమారుడు తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడైయుండునప్పుడు నన్ను వెంబడించిన మీరును పండ్రెండు సింహాసనముల మీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రములవారికి తీర్పు తీర్చుదురు" (మత్తయి 19:28).

పునర్జన్మ లేక "పునః స్థితి స్థాపన" అనే పదం యూదులు మెస్సీయ ఏలుబడిని సూచించే పదంగా ఉపయోగిస్తారు. "సమస్తము నూతనమైనవిగా చేయబడుట" అని NIV తర్జుమాచేస్తుంది.[37] భవిష్యత్తులో ఎప్పుడో కలిగే క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలనను యిది సూచించేది కాదు. కాని, క్రీస్తు మరణము, సమాధి, పునరుత్థానముల తరువాత వచ్చిన తొలి పెంతెకొస్తు దినాన స్థాపింపబడిన మెస్సీయ సంఘ/రాజ్యస్థాపనను [యిది] ఈ పదప్రయోగము సూచిస్తుంది (అపొ. 2).[38] మనుష్యకుమారుడు తన మహిమగల సింహాసనము మీద "ఆసీనుడైనప్పుడు" ఈ పునర్జన్మ లేక "పునః స్థితి స్థాపన" జరుగుతుందని గమనించాలి. పరలోకమందున్న తన తండ్రి యొద్దకు క్రీస్తు తిరిగివెళ్లినప్పుడు యేసుకు పట్టాభిషేకం జరిగింది (అపొ. 2:33-35). ఆయన ప్రస్తుతం సంఘమనే (మత్తయి 16:18, 19) తన రాజ్యం మీద (కొలస్సీ. 1:13) ఏలుబడి చేస్తున్నాడు (1 కొరింథీ. 15:24-28).

వారును "పండ్రెండు సింహాసనముల మీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రముల వారికి తీర్పు తీర్చుదురు" అని ప్రభువు తన అపొస్తలులకు వాగ్దానం చేశారు.[39] వారు సజీవులైయున్న దినాల్లో, తమ బోధతో ఇశ్రాయేలీయులకు "తీర్పు" తీర్చారు;[40] మరో దినాన, దైవప్రేరేపితమైన వారి రికార్డుతో ఇశ్రాయేలీయులకు (తక్కిన వారందరికి) "తీర్పు" తీర్చుతారు (యోహాను 12:48).

తరువాత తన్ను వెంబడించిన వారికి సాధారణమైన బహుమానాలను ప్రకటించారు: "నా నామము నిమిత్తము అన్నదమ్ములనైనను అక్క చెల్లెండ్రనైనను తండ్రినైనను తల్లినైనను పిల్లలనైనను భూములనైనను ఇండ్లనైనను విడిచి పెట్టిన ప్రతివాడును నూరు రెట్లు పొందును: ఇదియుగాక, నిత్యజీవమును స్వతంత్రించుకొనును" (మత్తయి 19:29). ఈ వాగ్దానాల మీద కొన్ని గమనికలు సూచింపబడ్డాయి.

(1) తన పని వర్ధిల్లునట్టు చేయబడిన త్యాగములను గూర్చి క్రీస్తు ప్రభువు మాట్లాడారు. "నా నామము నిమిత్తము" అని మత్తయి అన్నాడు (మత్తయి 19:29). "నా నిమిత్తమును, సువార్త నిమిత్తమును" అని మార్కు సూచించాడు (మార్కు 10:29).

“దేవుని రాజ్యము నిమిత్తము” అని లూకా పేర్కొన్నాడు (లూకా 18:29).

(2) ఆలాటి త్యాగాలు చేసిన వారు ఈ జీవిత కాలంలో బహుమానాలు పొందుతారు. మార్కు రచన ప్రకారం “ఇప్పుడు ఇహమందు ... నూరంతలుగా” అని చెప్పబడింది (మార్కు 10:30). “నూరంతలు” సాధారణమైన ప్రయోగంగా ఉపయోగింప బడింది. అయినా, సువార్త నిమిత్తము భౌతికమైన తమ కుటుంబాలనుండి దూరం చేయబడినవారు, (అది) ఆ ప్రతిపాదన నిజమని చెప్పగలరు. దేవుని కుటుంబమైన సంఘములో (1 తిమోతి. 3:15) వారికి వందల కొలదిమంది సోదర సోదరీమణులు ఉన్నారు – తమ్మును లక్ష్యపెట్టే “తల్లులు” సహితం ఉన్నారు.[41]

(3) ఏదియెలాగున్నా, తప్పుడు నటనతో ఎవడే తన్ను వెంబడించాలని ప్రభువు కోరలేదు. అందునుబట్టి “హింసలతోపాటు” అనే నిదానమైన మాటలు దీనిలో చేర్చబడ్డాయి (మార్కు 10:30; మత్తయి 5:10–12; అపొ. 14:22; 2 తిమోతి. 3:12). ఈ జీవితంలో, తీయదనంతోపాటు ఎల్లప్పుడు చేదు కలిసియుంటుంది.

(4) అత్యున్నతమైన బహుమానం పరలోకములో ఉంది. “... పరమందు నిత్యజీవము పొందకపోడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో అనెను” (లూకా 18:30). క్రైస్తవుడుగా ఉండడంలోగల దీవెనలను గూర్చి నా స్నేహితుడొకడు ప్రసంగించాడు “ఇవన్నియు, పరలోకం కూడా” అని దాన్ని పిలిచాడు.

### సంపాదించని బహుమానాలు

### (మత్తయి 19:30–20:16; మార్కు 10:31)

బహుమానాలను గూర్చిన క్రీస్తు బోధ ముగియలేదు. (మనకువలెనే) తన శిష్యులు మరొక సూత్రాన్ని గ్రహించవలసియుంది. అపొస్తలుల త్యాగమును బట్టియు, ప్రభువుతో వారికిగల ప్రత్యేకమైన సంబంధమును బట్టియు, బహుమానాలు అనుగ్రహింపబడేటప్పుడు సహజంగానే వారు “మొదటి” వారని ఊహించవచ్చు. ఆయన గతంలో చెప్పిన సూత్రాన్ని తిరిగి వారికి జ్ఞాపకం చేశారు (లూకా 13:30 చూడు): “మొదటి వారు అనేకులు కడపటి వారగుదురు, కడపటి వారు మొదటి వారగుదురు” (మత్తయి 19:30). “ఉపమానాలన్నిటిలో బహు గడ్డుదైన” అని Neil Lightfoot పిలిచిన [42] దానిని ఆయన పలికారు (మత్తయి 20:16ను చూడు).

మత్తయి 20:1–16లో, ఒక యజమానుడు, “తన ద్రాక్షాతోటలో పనివారిని కూలికి పెట్టుకొనుటకు ప్రొద్దున (6 గంటల వేళ) బయలుదేరి దినమునకు ఒక దేనారము చొప్పున పనివారితో ఒడబడి, తన ద్రాక్షతోటలోనికి వారిని పంపెను” (మత్తయి 20:1, 2). ద్రాక్షల కోత కాలము ఆగష్టు చివర సెప్టెంబరు మొదట్లో వస్తుంది. ద్రాక్షలు పరి పక్వమయ్యాయంటే, వెంటనే వాటిని త్రుంచడం అవసరం. ఆ భూమి యజమానుడు పనికొరకు కనిపెట్టువారిని సంత వీధిలో[43] (3 వ.) కలుసుకొన్నాడు. “దినమునకు ఒక దేనారము చొప్పున పనివారితో ఒడబడి”(2 వ.)[44] పనివారిని కూలికి పెట్టుకొన్నాడు.

ఆయనకు యింకా పనివారు కావలసి వచ్చెను, గనుక “దాదాపు తొమ్మిది గంటలకు” (3 వ.), మరియు “పంద్రెండు గంటలకును, మూడు గంటలకును” (5 వ.) అతడు

మరలా వెళ్లాడు. ప్రతిసారి ఆయన ఎక్కువ మందిని కూలికి పెట్టుకొన్నాడు. "యేమి న్యాయమో అది మీకిత్తునని" (4 వ.) వారికి వాగ్దానం చేశాడు. తిరిగి దాదాపు అయిదు గంటలకు వెళ్లి, మరికొందరు నిలిచియుండగా చూచి – ఇక్కడ దినమంతయు "మీరెందుకు ఊరకనే" (6 వ.) నిలిచియున్నారని వారిని అడుగగా వారు –"ఎవడును మమ్మును కూలికి పెట్టుకొన" లేదనిరి[45] (7 వ.).

"సాయంకాలము" (6 గంటలకు) అయినప్పుడు ఆ ద్రాక్షతోట యజమానుడు తన పనివారికి కూలి యియ్యనేర్పాటు చేశాడు (8 వ.). మోషే ధర్మశాస్త్రం ప్రకారం, ఏనాటి కూలి ఆ దినాన యివ్వవలసిందిగా ఆదేశించింది (లేవీ. 19:13; ద్వితీయో. 24:15).

దినమంతయు పనిచేసిన వారికి దిగులు పుట్టించేలా, వారికిని, ఆ దినములో చివరిగా ఒక గంట మాత్రమే పని చేసిన వారికిని ఒకే రకమైన కూలి యివ్వబడింది (మత్తయి 20:9, 10). దాన్ని గూర్చి వారు సణిగినప్పుడు (11, 12 వచనాలు), తమకు ఎంత యివ్వడానికి ఒడబడ్డాడో అంత వారికి యిచ్చినట్టును, తక్కినవారికి తనకిష్టం వచ్చినంత యివ్వడానికి తనకు హక్కు కలిగియున్నట్టును చెప్పాడు (13–15 వచనాలు[46]).

క్రైస్తవులవ్వడానికి జనులు "చివరి గడియవరకు" వేచియుండాలనే ఉద్దేశంతో ఈ ఉపమానం చెప్పబడలేదు. చివరిగా పిలువబడినవారు, తాము పిలువబడినది మొదలుకొని పనిచేస్తునే యున్నారు వీరు సువార్తను సంవత్సరాల తరబడి నిరాకరించుతూ, ముసలి తనంలో దేవుని రాజ్యంలోనికి రావాలని తలంచుతున్నవారు కారు. వేచియుండడమనేది ఈ రూపంలో ఎల్లప్పుడు అపాయకరమైనదే. చివరి వరకు వేచియుండ గోరినవారు అంతవరకు బ్రతికియుండక పోవచ్చు. పదకొండు గంటలప్పుడు క్రైస్తవులవ్వడానికి వేచియున్నవారు పదిన్నరకే చస్తారని చెప్పబడింది. రెండవదిగా, వారు అంతకాలము బ్రదికియుండినట్టయితే, వారు సువార్తకు లోబడలేనంతగా కఠినచిత్తులైయుండే అవకాశముంది (హెబ్రీ. 3:13; 6:6 చూడు). సువార్తద్వారా ఒక మనుష్యుడు ఎప్పుడు పిలువబడతాడో (2 థెస్స. 2:14), అప్పుడే అతడు లోబడాలి.

మరోవైపు, "యింత పని, యింత జీతము" అనే రూపంలో బహుమానం ఉండదు అనే విషయాన్ని ఆయన అపొస్తలులకును మిగిలిన మొదట పనిలో చేరినవారికిని గుర్తు చేయబడింది. బహుమానాలు సంపాదించేవి కావు. సర్వాధిపతియైన దేవుని కృపా మహదైశ్వర్యాన్నిబట్టి అవి ప్రసాదింపబడతాయి.

మనుష్యులచే దేవుని రాజ్యములో "మొదటివారు"గా గుర్తింపబడేవారు, దేవుని దృష్టిలో "కడపటివారే" అయ్యుండవచ్చు. ప్రత్యేకించి, వారు ఎక్కువైన దానికి పాత్రులనుకునే వారు – ఉపమానంలోని మొదటిగా నియమింపబడిన పనివారుగానే ఉండవచ్చు. దానికి భిన్నంగా, దేవుని రాజ్యములో ఏ ప్రాముఖ్యత లేదనుకునేవారు ("కడపటివారు"), దేవుని అంచనాలో "మొదటివారే" అయ్యుండవచ్చు (మత్తయి 20:16).

## ముగింపు

విడాకులు, చిన్నపిల్లలు, ధనము, బహుమానాలు అనే వాటిపై అడిగిన ప్రశ్నలకు ప్రభువు బదులిచ్చారు.[47] నీకు ఏ ప్రశ్నలున్నా, వీటికంటే అవి కఠినమైనవి కాకపోవచ్చు.

వాటికి జవాబు దేవుని గ్రంథంలో ఎక్కడో కన్పిస్తాయి. నీకు ఏవైన ప్రశ్నలుంటే, నీకంటే ఎక్కువ సంగతులు తెలిసినవారిని అడుగవచ్చు (అపో. 8:31 చూడు).[48] నీ ప్రశ్నలు రాసుకొని, దేవుని గ్రంథం చదువుతూ పోవచ్చు. ఏదో ఒక రోజు ఆశ్చర్యకరంగా బైబిలులోనుండి నీకు జవాబు లభిస్తుంది.[49] మన పాఠంలోనుండి నీవు ఈ విషయాన్ని మరచిపోవని నిరీక్షిస్తున్నాను: ప్రశ్నలుండడంలో తప్పు లేదు.

## నోట్సు

ప్రకటన వరుసలో "నీకు ప్రశ్నలున్నాయా? దేవునివద్ద జవాబులున్నాయి!" అనే ప్రసంగం (ప్రకటన 4, 9 వ. పేజీ ఆరంభంనుండి ఆంగ్ల సంచికలో ఉంది). ఆ పేరు ఈ పాఠానికి కూడా పనికి వస్తుంది "ప్రశ్నలు, జవాబులు" అనవచ్చు. – "ప్రశ్నలు, ప్రశ్నలు, ప్రశ్నలు" అనవచ్చు.

వివాహము, విడాకుల మీద ప్రభువు బోధించిన వాటిని తీవ్రంగా ఉపదేశించాలి. ట్రూత్ ఫర్ టుడే (ఆంగ్ల సంచికలో) డిసంబర్ 1988లో "అమెరికా, విడాకులు" అనే ప్రసంగం ఉంది – ఈ పుస్తకంలో "నీవు పెండ్లి చేసికోబోతున్నావా?" అనే పాఠమును కూడా చూడు. "విడాకుల కోర్టులనుండి బయట నిలిచేది ఎలా" అని కూడ ప్రసంగించ వచ్చు.

ఇండ్లలోను, స్థానిక సంఘాల్లోను పిల్లలు నడువవలసిన త్రోవను నేర్పించడం ముఖ్యమైన సంగతి గనుక "ప్రభువు మరియు పిల్లలు" అనే అంశం మీద ప్రసంగించ వచ్చు.

ధనవంతుడైన యువక అధికారిని గూర్చి ప్రసంగించవచ్చు. "ఒకటి నీకు కొదువగా నున్నది" అనేదాని మీద ప్రసంగించవచ్చు. నమ్మకంగా ప్రభువును వెంబడించే వారి బహుమానాలను గూర్చి మాట్లాడవచ్చు (మత్తయి 19:29). "సమస్తము, పరలోకం కూడా." ప్రభువు ఉపమానాలలో బహు గడ్డుదాన్ని గూర్చి – (ద్రాక్షతోట – పనివారు) ప్రసంగించవచ్చు

---

సూచనలు

[1]పాలస్తీనా అన్ని భాగాల్లో ప్రభువు ముగింపు పరిచర్యను మత్తయి, మార్కులు దాటి వారి వివరణలు గలిలయనుండి పెరయకు వెళ్లతాయి (మత్తయి 19:1; మార్కు 10:1). [2]"అవసరమైనది: స్వభావపు సర్దుబాటు"ను రివ్యూ చేయుము. [3]విడాకుల ఉదాహరణ W. W. Davies, "Divorce," ISBE, gen. ed. James Orr (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1939), 2:864. [4]మరొక అపాయాన్ని ఆలోచించు: ప్రభువు హేరోదు ప్రాంతంలో ఉన్నారు. హేరోదు భార్యను యోహాను దుఃఖపెట్టినందున, అతడు తన తలను పోగొట్టుకొన్నాడు. [5]మత్తయి మార్కుల్లో కొంచెం వ్యత్యాసం కన్పించినా, అవి ఒకదానినొకటి బలపరచు కొంటాయి, ఈ పాఠానికి ప్రాథమిక మూలము మత్తయి. [6]ఆదికాండం 1:27. [7]ఆదికాండం 2:24. [8]మత్తయి 19:4–6 మీద చర్చకు "అంటే, నీవు పెండ్లి చేసికోబోతున్నావా?" అనే ప్రసంగపు నోట్సు చూడు. [9]ద్వితీయో. 24:1–4ను చర్చించవల్లపడదు. అయినా సిలువలో క్రీస్తు తీసివేసిన నిబంధనలో అది భాగమని గుర్తుంచుకో. [10]ఇశ్రాయేలీయుల హృదయ కాఠిన్యాన్ని బట్టి దేవుడు ఎందుకు విడాకులను అనుమతించాడు అనే దానిపై అనేక వ్యాఖ్యానాలు వచ్చాయి. అందులో ఒకటి, "వివాహము చేసికొనుట యుక్తం కాదు" అనే యేసు శిష్యుల జవాబు.

[11]మత్తయి 19:8 యూదులను సూచిస్తుండగా, అపొ. 17:30 అన్యజనులను సూచిస్తుంది, అయినా సూత్రం ఒక్కటే. [12]మత్తయి 19:3–9 పై చర్చకు "అంటే, నీవు పెండ్లి చేసికోబోతున్నావా?" అనే పాఠం చూడు. [13]వారు ఒక యింటిలో ఉన్నట్టు మార్కు 10:10 సూచిస్తుంది. ప్రయాణం చేస్తుండగా రాత్రులందు విశ్రాంతికి వారు యిండ్లలోనికి ఆహ్వానించ బడ్డారేమో. [14]William Barclay, *The Gospel of Matthew,* vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1975), 197. [15]అన్యజనులైన రోమీయులను మనస్సులో ఉంచుకొని తన రచనను కొనసాగించినందున, స్త్రీలు పరిత్యజించడాన్ని మార్కు చేర్చియుండవచ్చు. [16]సూచన 10ని రివ్యూ చేయి. [17]ఈ ఆచారం అన్యుల ప్రపంచంలో సాధారణంగా ఆ దినాల్లో ఉంది. [18]వివాహరాహిత్యం వివాహపు స్థితికంటె ఎక్కువ పవిత్రమైనదేమి కాదు (హెబ్రీ. 13:4). వివాహం నిషేదించేది మత భ్రష్టత్వానికి గురుతుగా పౌలు చూచించాడు (1 తిమోతి. 4:3). [19]Robert Duncan Culver, *The Life of Christ* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 196-97. [20]ప్రభువు శిశువై యున్నప్పుడు సుమెయోను ఆయనను తన చేతులతో ఎత్తికొని ప్రార్థించాడు (లూకా 2:28–32).

[21]ఇంతకు ముందు ప్రభువు బిడ్డను ఎత్తికొన్నారు (మార్కు 9:36). [22]ప్రార్థించునప్పుడు చేతులుంచి ప్రార్థించుట వాడుక "కార్య గ్రంథం భాగం 3"ను చూడు. [23]H. I. Hester, *The Heart of the New Testament* (Liberty, Mo.: Quality Press, 1963), 180. [24]Culver, 196. [25]"క్రీస్తు జీవితం, 4ను" చూడు. [26]ఆ యువకుడు సమాజమందిరపు అధికారా? (మార్కు 5:36) నీకొదేములా సన్‌హెడ్రిన్ సభ్యుడో (యోహాను 3:1; 7:45, 50) మనకు తెలియదు. [27]మత్తయిలో – తాను "ఏ మంచి కార్యము" చేయాలని అడిగినట్టున్నాడు (మత్తయి 19:16). [28]ప్రభువు మరణం తరువాత మనం జీవిస్తున్నందున నేడు ఈ ప్రశ్నకు వేరే జవాబు ఉంటుంది. అయినా, సూత్రం ప్రాథమికంగా నిజమే: దేవుని వాక్యంలో జవాబు లభిస్తుంది. [29]మార్కులో –"మోసపుచ్చవద్దు" అని ఉంది (మార్కు 10:19). మత్తయిలోనైతే "నిన్నువలే నీ పొరుగువానిని ప్రేమించు" అని ఉంది (లేవీ 19:18బి నుండి). పది ఆజ్ఞల్లో చివరి ఆరు సంగ్రహమైయుంది. [30]"నీవు పరిపూర్ణుడవగుటకు కోరినయెడల" అని మత్తయి 19:21లో ఉంది.

[31]మత్తయి 6:19–21 చూడు. [32]"నన్ను వెంబడించుము" అనేది ప్రభువు కోరికలో ప్రధానమయ్యింది (మత్తయి 16:24). [33]సంఘం స్థాపింపబడిన తరువాత, కొన్నిసార్లు క్రైస్తవులు తమ ఆస్తులను అమ్మి యితరులకు సహాయం చేశారు (అపొ. 2:44, 45; 4:32–37), అయితే అది యిష్టపూర్వకమయ్యింది, ఆజ్ఞాపింపబడింది కాదు (అపొ. 5:3, 4). [34]ఇతరులకు సంబంధించిన దాన్ని ఆశించవద్దని పాతనిబంధన ఆజ్ఞాపించింది. తన సొంత సొత్తు విషయంలో స్వస్థబుద్ధిలేని అక్కరకు వర్తించేలా ప్రభువు దాన్ని విస్తరింపజేశారు (లూకా 12:13–15). [35]తన శిష్యులను కూర్చుకొనడంలో తన పరిచర్య చివరివరకు కొనసాగించారు (లూకా 14:33 చూడు). [36]పశువులకొరకు పెద్దగుమ్మము, మనుష్యులకొరకు చిన్న గుమ్మమును ప్రభువు సూచించినట్టు Lord George (1845–6) వివరించాడు. ఇలాటి వివరణను మతసంబంధమైన కట్టుకథ రూపించి రచయితలచే తీసుకోబడిందని. J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 547. [37]ఈ పదం తీతు. 3:5లో ఉపయోగింపబడింది – సమస్తము క్రొత్తవైనప్పుడు (2 కొరింథీ. 5:17). [38]లూకాలో "నా రాజ్యములో" (లూకా 22:30). మత్తయిలో "పునర్జన్మ" అని ఉంది (19:28). [39]ఒక అర్థంలో యిక్కడ, నిత్యత్వంలో క్రైస్తవులందరు ఏలుతున్నట్టు క్రొత్తనిబంధన అంటుంది (ప్రకటన 5:10; 2 తిమోతి. 2:12). క్రైస్తవులు "లోకమునకు తీర్పు తీర్చుదురు" (1 కొరింథీ. 6:2)–దేవుని వాక్యం బోధిస్తూ భక్తిగా జీవించడం వలన. [40]ఇశ్రాయేలీయులు దేవుని సంకల్పాన్ని నెరవేర్చలేదు (రోమా 9:6, 7). ఇశ్రాయేలు అంటే ఆత్మసంబంధమైన ఇశ్రాయేలు, (సంఘం) అని కొందరంటారు.

[41]ఇది అక్షరార్థంగా తీసికొనడానికి వీలులేదు. అయినా, క్రీస్తు శరీరంలో వారు అనుభవించే ప్రేమ అప్యాయతలకు యిది సంబంధించింది. [42]Neil Lightfoot, *The Parables of Jesus,* Part 2 (Austin, Tex.: R. B. Sweet Co., 1965), 52. దేవుడు మానవ విధానాలతో కట్టుబడడు (యెషయా 55:8,9). [43]ఇది అన్ని చోట్ల సాధారణమైన ప్రయోగం. [44]"దేనారాము" సామాన్య కూలివానికి ఒక దినపు కూలి. [45]ప్రతిసారి భూమి యజమానుడు వేవేరు సంతవీధులలో పనివారిని కనుగొనేవాడు. [46]"అసూయ కన్ను" అని 15 వచనం అంటుంది. ఆది భాషలో "చెడ్డ కన్ను" – స్వార్థము, దురాశ, అసూయ అనే అర్థమిచ్చేది (సామెతలు 28:22). [47]ఈ అంశాలపై యేసు బోధను సంగ్రహము చేయవచ్చు. [48]బైబిలు సంబంధించిన ప్రశ్నలుంటే అడుగవచ్చునని విద్యార్థులను అడుగు. [49]ఈ జీవిత కాలంలో ప్రశ్నల కన్నిటికి జవాబులు దొరకవు. బయలు పరచదగినవిగా కొన్ని విషయాలను దేవుడు భావించలేదు (ద్వితీయో. 29:29). అయితే మనం ఎరుగవలసినవన్నియు బైబిల్లో కన్పిస్తాయి. ఒకనాడు, ప్రభువు ఎదుట మనం నిలిచినప్పుడు, సమస్తం తేటపడతాయి.

# వివాహము, విడాకుల మీద ఉపదేశం

విడాకులు జరగడం అధికమౌతున్న, కొన్నిసార్లు ఈ విషయంలో ఉపదేశం ఎక్కువగా అవసరమౌతుంది. ఇతరుల ఫిలింగ్స్‌ను బాధిస్తావేమో అని సువార్తికులు తలంచవచ్చు. నేను "వివాహం, విడాకుల మీద ఉపదేశించేటప్పుడు, నా విధానం యిలా ఉంటుంది: వివాహం జీవితమంతటికి చేయబడింది, మీలో కొందరు విడాకులనే శ్రమగుండా వెళ్లి యుండవచ్చు. అది వాస్తవమైనా కాకపోయినా వివాహం స్థిరమైయుంది." దీనికి మంచి స్పందన లభిస్తుంది. మత్తయి 19:3-9; మార్కు 10:2-12 ఉపదేశించేటప్పుడు, కన్నులకు కొట్టినట్టు చూపుతాను.

వివాహమందు పురుషుడు తన భార్యను హత్తుకొనుటను గూర్చి ప్రభువు తెలిపారు (మత్తయి 19:4, 5).




వారు కేవలం చట్టపరంగా బంధించబడడం మాత్రమేగాక,[1] వారు దేవుని చేతను "జత పరచబడినవారైయుంటారు" (మత్తయి 19:6).




వారు మనుష్యులచేత "వేరుచేయబడినా" (మత్తయి 19:6) – అంటే, వారు విడదీయ బడినా, వారు దేవునిచేత జతపరచబడినవారే.




వారు యింకను వివాహితులుగానే నిలిచియుంటారు. ఈ విధంగా, ఒక పురుషుడు తన భార్యను పరిత్యజించి, మరియొకతెను పెండ్లి చేసికొనినయెడల, అతడు వ్యభిచారము

చేయువాడై యుంటాడు (మత్తయి 19:9).[2] అయితే అతడు దేవుని దృష్టిలో మొదటి స్త్రీతో యింకను వివాహబద్ధుడై యుంటాడు.




తన భర్తను విడనాడి మరియొకని వివాహం చేసికొనిన స్త్రీ విషయం గూడా అదే (మత్తయి 10:12).




తన వివాహపు నిబంధన విషయంలో అపనమ్మికగా ఉన్న పరిస్థితిలో మాత్రమే మినహాయింపు చేయబడింది.[3] అలా జరిగినప్పుడు, నిర్దోషమైన పార్టీ – తన భార్యకు లేక భర్తకు విడాకులిచ్చి – తిరిగి వివాహం[4] చేసికోవచ్చు. ఆలాటి పరిస్థితి దేవునికి వ్యతిరేకంగా ఉండదు.[5]

---

సూచనలు

[1]దేశ చట్టాలకు లోబడమని బైబిలు అంటుంది (రోమా. 13:1). ఇవి వివాహానికి సంబంధించినవి కూడా. [2]"వ్యభిచారం" అనేది లైంగిక పాపం (నిర్గమ. 20:14). ఇందులో ఒక వివాహితుడు ఉండవచ్చు. [3]"జారత్వం" మినాహాయింపుగా ఉపయోగించబడింది. వివాహితులు కాని వారి మధ్య లైంగిక బంధుత్వాన్ని జారత్వమంటారు. నేను అనుబంధ వ్యాసంలో ఈ ఛార్ట్‌ను తయారు చేసినప్పుడు చివరిలో దానికింద ఈ పదాలను ఉపయోగిస్తాను. అవినీతిని; మినహాయించి గ్రీకులో "జారత్వం–మినహాయించి" అని ఉంది (KJV చూడు). ఫోర్నికేషన్ అనేపదం ఏదైనా లైగింక పాపానికి లేదా అవివాహితుల నడుమ లైంగిక నేరాన్ని నిరూపిస్తూంది. ఈ పేరాలో ఆ పదం వివాహనంతరం చేసే ఏ లైంగిక నేరానికైన అన్వయిస్తుంది. [4]అవినీతికి మినహాయింపు అనేపదం కేవలం  విడాకులనే సమర్థించదు మరొకరిని పెండ్లాడడానికి, ఆ విధంగా మళ్ళీ పెళ్ళి చేసుకోడాన్ని అంగీకరిస్తుంది. ఈ పేరా విడాకులనే కాదు, మరొవివాహాన్ని కూడా అంగీకరిస్తుందని కొందరు విశ్వసిస్తారు. [5]ప్రభువు వాక్యాలు నిర్దోషులకు సంబంధించిన విడాకులను మాత్రమే అంగీకరిస్తాయి. కాని శాసించలేదు. "శాస్త్ర సమ్మతమైన కారణం" ఉంటేకాని విడాకులనెప్పుడూ తేలికగా తీసికోకూడదు. విడాకుల ఫలితాంశాలను గూర్చి ప్రత్యేకించి అవి పిల్లల మీద ప్రభావాన్ని చూపుతాయి. "మంచి విడాకులు" అనేవి లేవు.